# అన్ని పండుగలకు ప్రాధాన్యం

- ప్రజాప్రతినిధులు
- బతుకమ్మ చీరెలు, క్రీడా సామగ్రి పంపిణీ

భైంసాటౌన్ : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కల్పనా జాదవ్

భైంసాటౌన్, అక్టోబర్ 5 : అన్ని పండుగలకు సీఎం కేసీఆర్ సమాన ప్రాధాన్యతనిస్తున్నారని ఎంపీపీ కల్పనా జాదవ్ పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ప్రభుత్వం కానుకలను అందిస్తున్నదన్నారు. అలాగే క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఎంపీపీ అందించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ పిప్పెర కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ తోట రాము, బీఆర్ఎస్ నాయకులు గణేశ్ పాటిల్, రాంకుమార్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, సర్పంచ్ ప్రసాద్ పటేల్, దుప్పె గణేశ్, ఎంపీటీసీలు నర్సారెడ్డి, మాణిక్, నాయకులు పోతన్న, రమేశ్, వెంకటర్ రెడ్డి, మేరాజ్, సంజీవ్ పటేల్, సిద్దూర్ సర్పంచ్ మారుతి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీవో మోజమ్ హుస్సేన్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, సిరాల సర్పంచ్ సతీశ్, బిజ్జూర్ సర్పంచ్ శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, అక్టోబర్, 5 : మండల కేంద్రంలోని ఐకేపీ హాలులో మండల పరిషత్ అధ్యక్షుడు అప్క గజ్జారాం ఆయా మహిళా సంఘాలకు, వీవోఏలకు చీరెలను పంపిణీ చేశారు. మొదటి దశలో 8 వేల చీరెలు అందజేయనున్నామని, మిగితా 1200 చీరెలు రెండో దశలో అందజేస్తామని అధికారులు తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బ్యాగరీ లక్ష్మి, కార్యదర్శి అనిత, వైస్ ఎంపీపీ పసుల మౌనిక నవీన్, కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం అశోక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ ఉన్నారు. స్థానిక మండల కేంద్రంలో 15 గ్రామపంచాయతీలకు ఎంపీపీ అప్క గజ్జారాం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా సామగ్రిని యువత సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు.

కుంటాల : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

సీసీ రోడ్లు, జీపీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న నాయకులు

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

భైంసాటౌన్, అక్టోబర్ 5 : మండలంలోని మాంజ్రి గ్రామంలో సీసీ రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నాయకులు మేరాజ్, తాళ్ల హన్మండ్లు, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రావు పటేల్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కామోల్‌లో రూ. 10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. రూ. 8.50 లక్షలతో సీసీ రోడ్లు, రూ. లక్ష 50 వేలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు అమేందర్ రెడ్డి తెలిపారు. హాస్గుల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రూ. 10 లక్షలు మంజూరైనట్లు ఎంపీటీసీ మాణిక్ తెలిపారు.

**భైంసాలో..**

భైంసా, అక్టోబర్ 5 : భైంసాలోని ఏపీ నగర్ లోని 4వ వార్డులో గురువారం కౌన్సిలర్ చందులాల్ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఎంపీ ల్యాండ్స్ కింద మంజూరైన రూ. 4.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందులో ఆనంద్, దత్తు తదితరులు ఉన్నారు.

## నేడు దేగాంలో అల్పాహార పథకం ప్రారంభం

భైంసాటౌన్, అక్టోబర్, 5: మండలంలోని దేగాం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నుంచి విద్యార్థులకు అల్పాహారం అందజేయనున్నట్లు పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి సుభాష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఓ పాఠశాలను ఎంపిక చేశారని పేర్కొన్నారు. దసరా సెలవుల అనంతరం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందిస్తామన్నారు.

కుభీర్ : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న పల్సి గ్రామస్తులు

## పల్సిని మండలంగా ప్రకటించాలి

కుభీర్, అక్టోబర్ 5 : మండలంలోని పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు గురువారం ముథోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు, సర్పంచ్ శ్రీరాముల కవిత రాజేశ్ చారి, ఎంపీటీసీ కొట్టె రాజమణి హన్మాండ్లు, మాజీ సర్పంచ్ దత్తురాం పటేల్, సిర్పెల్లి(హెచ్) సర్పంచ్ పబ్బు రాజేంధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజన్న, భోజారాం, రమేశ్, రాజ్ కిరణ్, ఇజాప్ గజ్జారాం, యువకులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌లో..**

లోకేశ్వరం, అక్టోబర్ 5 : అబ్దుల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనానికి రూ. 2.50 లక్షలు, గ్రంథాలయానికి రూ. 2.50 లక్షలు మంజూరైనట్లు ఎంపీపీ ఇందిరా గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించారు. నాయకుడు రాజా రెడ్డి, సంఘం సభ్యులు రవి, గంగాధర్ దేవన్న, భూషణ్, పెద్ద పోతన్న తదితరులుపాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

లోకేశ్వరం, అక్టోబర్ 5 : ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న ఆట వస్తువులను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, సర్పంచ్‌లు, నర్సింగ్ రావు, శేఖర్ రెడ్డి, భుజంగ్ రావు పటేల్, భీంరావు, దిగంభర్, బండి ప్రశాంత్, పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

## మున్నురుకాపు కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన మున్నూరుకాపు కార్యవర్గ సభ్యులు

భైంసాటౌన్, అక్టోబర్, 5 : మండలంలోని మహాగాం గ్రామంలో గురువారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దర్శన శంకర్, ఉపాధ్యక్షులు కే దిగంబర్, కోశాధికారిగా పుడారి సాయినాథ్, కార్యదర్శిగా రౌతు రాజు, ఉప కార్యదర్శిగా పుప్పాల సాయినాథ్‌ను ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు పేర్కొన్నారు.

## బెల్‌తరోడ మండలం ఏర్పాటుపై సంబురాలు

తానూర్, అక్టోబర్ 5 : మండలంలోని బెల్‌తరోడ గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బెల్‌త రోడతో పాటు మండలంలోని 12 గ్రామాల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం బెల్‌తరోడ గ్రామంలో గ్రామ సర్పంచ్ గోప సాయినాథ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రశేఖర్‌రావు, మంత్రులు తారక రామారావు, ఐకే రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోప సాయినాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. మండల వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌యాదవ్, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పెర కృష్ణ, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవీదాస్, జాగృతి నాయకులు అతల్ దేవిదాస్, పోశెట్టి, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, వీడీసీ అధ్యక్షుడు మేకల గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు పిప్పెర గోపాల్, మౌళా ఖాన్, చుక్కబొట్ల భోజన్న, మారుతిపటేల్, నాయకులు మధుపటేల్, బాలాజీ, పురుషోత్తం, రాకేశ్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులదే కీలక పాత్ర

భైంసా, అక్టోబర్ 5 : భారత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని శ్రీ మేధా హైస్కూల్ డైరెక్టర్ సిందే ప్రేమానంద్ పాటిల్ అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సీనియర్ ఉపాధ్యాయులు ప్రముఖ కవి, రచయిత జాదవ్ పుండలిక్ రావు పాటిల్‌ను సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిందే సాయినాథ్ పాటిల్, కరస్పాండెంట్ ఎం శ్రీకాంత్, అకాడమిక్ ఇంచార్జీ సందీప్ పాటిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక

ముథోల్, అక్టోబర్ 5 : ముథోల్‌లోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఈ నెల 6న విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక నిర్వహిస్తున్నట్లు ఏఈ శ్రీకాంత్ తెలిపారు. దీనికి చైర్మన్ ఈశ్వరయ్య, టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, విద్యుత్ శాఖ ఏడీఈ లక్ష్మణ్, సభ్యులు రాజాగౌడ్‌తో పాటు తదితరులు హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్యాగులు, స్టీల్ ప్లేట్ల పంపిణీ

భైంసాటౌన్, అక్టోబర్ 5 : వాలేగాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షయ మెడికల్ ఏజెన్సీస్ హైదరాబాద్ నిర్వాహకులు బాదం శంకర్, కట్కం దత్తాత్రేయ స్కూలు బ్యాగులు, స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. హెచ్ఎం సంజయ్ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ముథోల్, అక్టోబర్, 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవలే లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపిన వినయ్, సాయి చరణ్ అనే విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జోనల్ స్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడంపై ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశార. జోనల్ స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.